


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:25 MONDAY,JUNE 22,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :25 సోమవారం, జూన్ 22, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం సంక్షేమ పథకాలతో సంబరాల్లో తెలంగాణ ప్రజలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి;

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయి. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందడంతో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుండగా, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఆశాకిరణంగా మారింది. అదే సమయంలో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతోంది. ఉచిత కరెంటు పథకం వల్ల వేలాది కుటుంబాలు విద్యుత్ బిల్లుల భారంనుంచి ఉపశమనం పొందుతున్నాయి. మరో వైపు, సొంత ఇంటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించడం ద్వారా నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వచ్చిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు ప్రధాన సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సంతోషాన్ని నింపుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఉచిత కరెంటుతో వెలుగులు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా... సన్న బియ్యంతో సంతోషం... సంక్షేమ పథకాలతో సంబరాల్లో తెలంగాణ ప్రజలు





## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని...

### ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

- -నేడు దేశవ్యాప్తంగా నీట్ రీ ఎగ్జామ్
- -నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయిన ప్రధాని మోదీ
- -ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- -పరీక్ష ప్రారంభమయ్యాకే తన నివాసానికి బయలుదేరిన వైనం
- -దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా హాజరవుతున్న నీట్ రీ-ఎగ్జామ్
- -భయం లేకుండా పరీక్ష రాయాలని విద్యార్థులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సూచన

## బీజేపీ కుట్రలు ప్రజలకు తెలియాలనే ఈ పోరాటం




తెలంగాణ పత్రిక : తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని అధికార బీజేపీ, ఎన్నికల సంఘం లాలూచీ పడి కుట్రపూరితంగానే తన నామినేషన్‌ను తిరస్కరించాయని ఆమె ధ్వజమెత్తారు. తనపై వస్తున్న ఆరోపణలను మీనాక్షి పూర్తిగా ఖండించారు. తన రాజ్యసభ సీటును అక్రమంగా చోరీ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకోసం మరొకరితో రాజీనామా చేయించి తెలంగాణలో రాజ్యసభ సీటు 2లో



## ట్రై సిరీస్ ఛాంపియన్ భారత్-ఏ...

12

### ఫైనల్లో శ్రీలంకపై ఘనవిజయం

- శ్రీలంక వేదికగా జరిగిన ట్రై సిరీస్‌ను భారత్ 'ఏ' జట్టు కైవసం
- ఫైనల్లో శ్రీలంక 'ఏ' జట్టుపై 66 పరుగుల తేడాతో విక్టరీ
- యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 29 బంతుల్లో 94 పరుగులతో విధ్వంసం
- లిస్ట్ ఏ క్రికెట్‌లో 11 బంతుల్లోనే వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు
- యశ్ ఠాకూర్, విప్రాజ్ నిగమ్ లకు చెరో మూడు వికెట్లు

## నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది

-రీ-నీట్ పరీక్షను హాజరైన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం -వేలాది మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని మంత్రి వెల్లడి -ఇది విద్యార్థుల సంక్షేమానికి నిదర్శనమన్న మంత్రి పొన్నం ప్రభాకర్ -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయమని ప్రశంస



తెలంగాణ పత్రిక : నేడు జరిగిన రీ-నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ -మిగతా2లో

## పామాయిల్‌తో రైతు భవిష్యత్‌కు బంగారు బాట

- -తెలంగాణను దేశంలోనే అతిపెద్ద పామాయిల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- -మల్కారం, గుత్తావారిగూడెంలో రైతుల ఆత్మీయ సమ్మేళనం
- -మంత్రి తుమ్మలకు పూలవర్షం, కొమ్ము నృత్యాలతో ఘన స్వాగతం
- -'ప్రజల దీవెనలే నాకు శ్రీరామరక్ష'

-- మంత్రి తుమ్మల




తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, తెలంగాణను దేశంలోనే అతిపెద్ద పామాయిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు -మిగతా2లో



## కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు.

2

- -కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దగ్ధమైన ఎలక్ట్రిక్ బస్సు
- -షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అంచనా
- -డ్రైవర్ అప్రమత్తతతో సురక్షితంగా బయటపడ్డ 41 మంది ప్రయాణికులు
- -నిమిషాల వ్యవధిలోనే పూర్తిగా కాలిపోయిన బస్సు

## ఒకేసారి మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ




-కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ
-దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని




## రాహుల్‌ను కలవాలి.. రేవంత్ ద్వారా అపాయింట్‌మెంట్ కోరిన రాంచందర్ రావు

తెలంగాణ పత్రిక : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై వినతిపత్రం సమర్పించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం స్పందించడంలో, అపాయింట్‌మెంట్ కల్పించడంలో -మిగతా2లో

## పశ్చిమాసియాలో శాంతి దిశగా మరో కీలక అడుగు..

### స్విట్జర్లాండ్‌లో అమెరికా-ఇరాన్ కీలక చర్చలు

తెలంగాణ పత్రిక : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని నెలకొల్పేందు కు దౌత్యపరమైన ప్రయత్నాలు ఊపందుకున్నాయి. అమెరికా-ఇరాన్ -మిగతా2లో

## సైబర్ నేరాల బాధితులకు రూ.45.21 కోట్ల రిఫండ్




తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో సైబర్ నేరాల బాధితులకు ఇప్పటి వరకు రూ.45.21 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదివారం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఈ -మిగతా2లో

## నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది

-మొదటిపేజీ తరువాయి : ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పామాయిల్‌తో రైతు భవిష్యత్‌కు బంగారు బాట

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలకు రైతులు, అభిమానులు పూలవర్షం కురిపిస్తూ, సంప్రదాయ కొమ్ము నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతులు మంత్రిని ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ప్రజాసేవ, అభివృద్ధి ధ్యేయంతోనే కొనసాగుతోం దన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో సత్తుపల్లి ప్రజలు తనకు రాజకీయంగా తొలి అవకాశం కల్పించారని గుర్తుచేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించే సాంప్రదాయ పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, అకాల వర్షాల వల్ల నష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో పామాయిల్ సాగు రైతులకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందన్నారు. పామాయిల్ సాగులో చీడపీడల బెడద, కోతుల సమస్య, వర్షాల ప్రభావం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో విస్తరించిన పామాయిల్ తోటలు మలేషియాను తలపించేలా పచ్చదనంతో అలరిస్తున్నాయని చెప్పారు. పామాయిల్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే రెండు లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరించిందని, రాబోయే రోజుల్లో పది లక్షల ఎకరాలకు విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. పామాయిల్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క వంటి పంటలను సాగు చేసి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ సీజన్‌లోనే సత్తుపల్లి నియోజక వర్గంలోని కల్లూరుగూడెం, వైరా నియోజక వర్గాల్లో కొత్త ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ సభా వేదికపైనే మంత్రి తుమ్మలకు 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు తెలియజేసి భావోద్వేగానికి గురయ్యారు. రాజకీయ నేపథ్యం లేని ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజల ఆశీర్వాదాలే ఈ స్థాయికి తీసుకువచ్చాయని పేర్కొన్నారు. తన చిన్ననాటి కష్టాలను గుర్తుచేసుకుంటూ, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతోనే గండుగులపల్లి నుంచి గోపాలపురం వరకు రూ.17 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరైందన్నారు. నియోజకవర్గానికి వ్యవసాయ (హార్టికల్చర్) కళాశాల తీసుకురావడం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సబ్‌స్టేషన్ల ఏర్పాటులో మంత్రి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 1983లో మలేషియా నుంచి పామాయిల్ విత్తనాలు తీసుకొచ్చి ఈ ప్రాంత వ్యవసాయ రూపురేఖలను మార్చిన ఘనత తుమ్మల నాగేశ్వరరావుదేనని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దామెర మురళి మహిపాల్, కాసాని వెంకటేశ్వరరావు, పామాయిల్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి. సత్యనారాయణ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమా మహేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, యర్రా వసంతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, సర్పంచ్ రుక్మిణి, కొల్లు బాలయ్య చౌదరి, సోయం మల్లికార్జునరావు, సుంకుపల్లి వీరభద్రం, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, శ్రీరాముల ప్రసాద్, రావు గంగాధరరావు, బుద్దే కోటేశ్వరరావు, గడ్డిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను కలవాలి.. రేవంత్ ద్వారా అపాయింట్‌మెంట్ కోరిన రాంచందర్ రావు

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు, గ్యారంటీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతునప్పటికీ మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, వ్యవసాయ కార్మికులు, పేద కుటుంబాలకు ఇచ్చిన పలు కీలక హామీలని ఇంకా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు.

**పేద కుటుంబాలకు నిరాశే..**

మహిళలు నెలకు రూ.2,500 అందుతుందని ఆశించిన ఆర్థిక సహాయం కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. అలాగే రైతుభరోసా కింద ఎకరాకు రూ.15,000 వస్తుందని అన్నదాతలు ఇంకా వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూడా నిరాశే ఎదురవుతోందని తెలిపారు. విద్యార్థులు, యువత పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, విద్యాభరోసా పథకం కింద ఇస్తామన్న రూ.5 లక్షల సహాయం ఇంకా ఎందుకు కార్యరూపం దాల్చలేదని నిలదీశారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పదేపదే నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు.

**వీలైనంత త్వరగా నాకు అపాయింట్‌మెంట్ ఇప్పించాలి..**

అంతేకాకుండా, వృద్ధులు నెలకు రూ.4,000 పెన్షన్ కోసం ఇంకా వేచి చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక సహాయాన్ని పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇప్పటికీ అమల్లోకి ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు కూడా తమకు ఇస్తామన్న ఉచిత స్కూటర్ల కోసం ఇంకా వేచి చూస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరాశ పెరుగుతోందని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆందోళనలను, సమస్యలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు వీలైనంత త్వరగా తనకు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు రాంచందర్ రావు.

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది. అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు ఇబ్బంది పడతారని ప్రధాని భావించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ఆయన విమానాశ్రయం నుంచి బయటకు రాకుండా అక్కడే వేచి ఉండాలని నిర్ణయించుకున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత, అంటే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే ఆయన తన నివాసానికి బయలుదేరారు.

# ఒకేసారి మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ..

భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటిచెబుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక 'దూనగిరి', భారీ సర్వే నౌక 'సంశోధక్', జలాంతర్గామి విధ్వంసక నౌక 'అగ్రే' లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోదీ తెలిపారు. మూడు నౌకల ప్రత్యేకతలు దూనగిరి: ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు. సంశోధక్: ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి. అగ్రే: ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు రూ.45.21 కోట్ల రిఫండ్

రాష్ట్రంలో సైబర్ నేరాల బాధితులకు ఇప్పటి వరకు రూ.45.21 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదివారం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఈ నగదు మొత్తాన్ని రిఫండ్ చేసినట్లు వివరించింది. సైబర్ నేరాల ఫిర్యాదుల ఆధారంగా 6,303 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. ఫ్రీజ్ చేసిన ఈ మొత్తం విలువ రూ.45.21 కోట్లు అని స్పష్టం చేసింది. టీజీసీఎస్‌బీ ద్వారా 77 కేసుల్లో రూ.6.83 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో.. హైదరాబాద్‌లో 779 కేసుల్లో రూ.4.04 కోట్లు, సైబరాబాద్‌లో 755 కేసుల్లో రూ.3.22 కోట్లు, రాచకొండలో 167 కేసుల్లో రూ.1.69 కోట్లు రిఫండ్ చేసినట్లు గణాంకాలతో సహా టీజీసీఎస్‌బీ వివరించింది. తెలంగాణ సైబర్ నేర నెట్‌వర్క్ పోర్టల్ ద్వారా మొత్తం 59,953 కేసుల్లో రూ.445.41 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు వివరించింది. అపరిచిత లింకులు, ఓటీపీలు, పిన్ లు, పాస్‌వర్డ్స్ ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు టీజీసీఎస్‌బీ స్పష్టం చేసింది.

## బీజేపీ కుట్రలు ప్రజలకు తెలియాలనే ఈ పోరాటం

-మొదటిపేజీ తరువాయి : తన రాజ్యసభ సీటును అక్రమంగా చోరీ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకోసం మరొకరితో రాజీనామా చేయించి తెలంగాణలో రాజ్యసభ సీటు తీసుకోలేనని, మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని కాబట్టే అక్కడి నుంచే సీటు కోరుకుంటానని ఆమె అన్నారు.

**నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవు**

నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం ఇచ్చానంటూ వస్తున్న వార్తలపై మీనాక్షి నటరాజన్ స్పష్టతనిచ్చారు. 'నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవు. అసలు నామినేషన్ పత్రంలో 'లీగల్ నోటీస్'కు సంబంధించిన ప్రత్యేక కాలమ్ ఎక్కడా లేదు. లేని కాలమ్‌ను సాకుగా చూపి, సాంకేతిక కారణాల పేరుతో నా నామినేషన్‌ను తిరస్కరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం' అని ఆమె మండిపడ్డారు. కావాలనే బీజేపీ తనపై అబద్ధాలు సృష్టిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు.

**కాంగ్రెస్ నేతల పాత్ర లేదు.. అంతా బీజేపీ కుట్రే!**

ఈ నామినేషన్ తిరస్కరణ వెనుక సొంత పార్టీ నేతల హస్తం ఉందంటూ వస్తున్న పుకార్లను ఆమె తోసిపుచ్చారు. 'నా నామినేషన్ తిరస్కరణలో కాంగ్రెస్ నేతల పాత్ర ఏమాత్రం లేదు. మా పార్టీ అంతా ఏకతాటిపైనే ఉంది. ఇదంతా పూర్తిగా బీజేపీ ఆడిన నాటకం. ప్రజాస్వామ్య వ్యవస్థలను వాడుకుని బీజేపీ చేస్తున్న కుట్రలను, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లడమే నా ప్రస్తుత పోరాటం' అని మీనాక్షి స్పష్టం చేశారు.

**ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం**

కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి లొంగి ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించిందని, విపక్ష నాయకులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆమె ఆరోపించారు. చట్టబద్ధంగా దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని కుతంత్రాలతో లాక్కున్నారని, ఈ అన్యాయంపై వెనక్కి తగ్గేదే లేదని, ప్రజల మద్దతుతో బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తానని మీనాక్షి నటరాజన్ తేల్చిచెప్పారు.

## కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు..

-మొదటిపేజీ తరువాయి : కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఇవాళ ఉదయం 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సు అలుగునూరు దాటి కాకతీయ కాలువ సమీపానికి చేరుకోగానే ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన డ్రైవర్ ప్రశాంత్, బస్సును రోడ్డు పక్కన ఆపివేశారు. క్షణాల్లోనే ఆయన బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ ద్వారాన్ని కూడా తెరిచి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. ప్రయాణికులు కిందకు దిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

## పశ్చిమాసియాలో శాంతి దిశగా మరో కీలక అడుగు..

శనివారం రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌తో పాటు ఆయన సతీమణి, అమెరికా సెకండ్ లేడీ ఉషా వాన్స్ అమెరికా నుంచి స్విట్జర్లాండ్‌కు పయనమై ఈ ఉదయం చేరుకున్నారు. స్విట్జర్లాండ్‌కు బయలుదేరే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ, ఈ చర్చలు రెండు ముఖ్యమైన అంశాలపై కేంద్రీకృతమై ఉంటాయని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంపై సందిగ్ధతను తొలగించి, ఒక నిశ్చయమైన ఒప్పందానికి రావడం ఒకటి కాగా.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో అక్కడ కాల్పుల విరమణను అమలు చేయడం మరొకటని ఆయన స్పష్టం చేశారు. 'అక్కడ (లెబనాన్) పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలూ సురక్షితంగా ఉండాలనేదే మా ప్రాథమిక లక్ష్యం. పరస్పర దాడుల్లో 'కోడి ముందా-గుడ్డు ముందా' అనే సమస్యను వీడి, కాల్పుల విరమణ నిలకడగా ఉండేలా చేయడమే మా ప్రయత్నం' అని వాన్స్ పేర్కొన్నారు. ఇరాన్ బృందం 'మినాబ్ 168' రాక మరోవైపు, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, ఆ దేశ ప్రధాన చర్చల ప్రతినిధి ఎమ్.బి.గాలిబాఫ్ నేతృత్వంలోని బృందం ఇప్పటికే జ్యూరిచ్ చేరుకుంది. ఇరాన్ లో జరిగిన 'మినాబ్ పాఠశాల ఘటన' బాధితుల జ్ఞాపకార్థం ఈ బృందానికి 'మినాబ్ 168' అని ఇరాన్ పేరు పెట్టింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందనే కారణంతో ఇరాన్ సాయుధ దళాలు 'హోర్ముజ్ జలసంధి' ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ ఉద్రిక్తతల నడుమే ఇరాన్ ప్రతినిధులు చర్చల కోసం స్విట్జర్లాండ్ రావడం గమనార్హం. మధ్యలో కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ, తాజా సమాచారం ప్రకారం(ఆదివారం, జూన్ 21) స్విట్జర్లాండ్‌లోని లూసర్న్ సమీపంలోని ప్రసిద్ధ బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ఈ చరిత్రాత్మక చర్చలు అధికారికంగా మొదలయ్యాయి. తెరవెనుక ముమ్మర దౌత్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ బుధవారం వర్చువల్ విధానంలో 14 అంశాల ఒప్పందంపై సంతకాలు చేశారు. ఉద్రిక్తతలకు ముగింపు పలకడం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, అణు ఒప్పందంపై చర్చలు ప్రారంభించడం ఈ భేటీ ప్రధాన లక్ష్యాలు. ఈ ఒప్పందాన్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు అమెరికా రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విట్జర్లాండ్‌లో ఉండి చర్చల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఇరు దేశాలకు ప్రధాన మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని, విదేశాంగ మంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్ థానీ కూడా శుక్రవారమే స్విట్జర్లాండ్ చేరుకున్నారు.

నిజానికి ఈ చర్చలు శుక్రవారమే (జూన్ 19) ప్రారంభం కావాల్సి ఉంది. కానీ లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు పెరగడం, ఇరాన్ తన 'హోర్ముజ్ జలసంధి'ని మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో చర్చలు కాస్త ఆలస్యమై నేటి ఉదయం పట్టాలెక్కాయి.

## కాంగ్రెస్ పాలనలో మిడ్ మానేరు ఎడారిలా మారింది: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సముద్రాన్ని తలపించేలా జలకళతో కళకళలాడిన రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎడారిలా మారిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు.ఆదివారం చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మిడ్ మానేరు జలాశయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు గుండెకాయలాంటి మిడ్ మానేరు జలాశయం పూర్తిగా ఎండిపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలను నింపాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారకముందే ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులతో కలిసి నీరు లేక ఎడారిలా మారిన మిడ్ మానేరు జలాశయంలో కబడ్డీ, క్రికెట్ ఆడి నిరసన తెలిపారు.

## లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అభినందనలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక



జాతీయ లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, రాజీకి అవకాశం ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై దర్యాప్తులో ఉన్న, కోర్టు విచారణలో ఉన్న 265 కేసులు, 23 పెట్టీ కేసులు, 1043 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు, 2419 ట్రాఫిక్ చలాన్ కేసులు, 75 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించినట్లు వెల్లడించారు.సైబర్ నేరాల బాధితులకు సంబంధించి వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలిపివేసిన రూ.22,31,23 5/- మొత్తాన్ని తిరిగి అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రావణ్ యాదవ్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాతో ఆరోగ్య వంతమైన సమాజం సాధ్యం

-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

జగిత్యాల ప్రతినిధి,జూన్ 21 (తెలంగాణ పత్రిక)



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది యోగా సాధనలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ యోగాభ్యాసంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు లభిస్తున్న ఆదరణ భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ఎంతో ఉపయుక్తమని, యువత ఆరోగ్య పరిరక్షణకు యోగాభ్యాసం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం సాధించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాం తత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, ఆయుష్ శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ ఛైర్మన్ సమిండ్ల వాణి, వివిధ శాఖలఅధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 21



ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి పురస్కరించుకొని జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి ఒక విధంగా ఉద్యమానికి వారే మార్గదర్శకం అని చెప్పక తప్పదు.తొలితరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన కొరకు వారికి ఒక మార్గదర్శకుడిగా నిలిచారు. కెసిఆర్ పదవులు త్యాగం చేసిన సందర్భంగా రాజకీయ పార్టీ ఆవిర్భావం చేసినప్పుడు దిశా నిర్దేశం చేసే విధంగా జయశంకర్ మార్గదర్శకులుగా నిలిచారు విద్యార్థి దశ నుండి తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింప పడ్డప్పుడు మాత్రమే ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అని భావన కలిగి ఉన్న నాయకులు ప్రొఫెసర్ జయశంకర్. ఆనాడు హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంలో విలీనం కావడాన్ని వ్యతిరేకించారు.69 లో ఉద్యమం కానీ మలిదశ చివరి ఉద్యమంలో కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమ బలపేతానికి మార్గదర్శకులుగా నిలిచిన జయశంకర్ యావత్ తెలంగాణ జాతికి జాతిపితగా మనం భావించడం జరుగుతుంది. వారి ఆశయాలకు అనుగుణంగా ఏ నిధులు నీళ్లు నియామకాలు ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని ఉద్యమం ప్రారంభింప చేయడం జరిగిందో అందులో భాగంగా గత దశాబ్ద కాలం కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఈ ప్రాంతానికి చెందిన నీళ్ల హక్కుల పొందడంలో కానీ ఉద్యోగాల కల్పన లో కాని సమకూర్చంలో కానీ వారు చేయని కృషి లేదు. కేవలం ఆశల పల్లకిలో ఊరేగింప చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఈ 30 మాసాల కాలంలో వారు చేసిన వాగ్దానాలు అమలు చేయలేకపోవడం కాకుండా ఆనాడు కెసిఆర్ అమలు చేసిన కార్యక్రమాలు అన్నీ నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేయడం దురదృష్టకరం తెలంగాణ రాష్ట్రం తిరిగి కెసిఆర్ గారి నాయకత్వంలో వారి ఆధ్వర్యంలో మాత్రమే పునర్నిర్మాణం చేయగలుగుతుంది అనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తు ఆచార్య జయశంకర్ కి నివాళులు అర్పిస్తున్నాను అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 21

యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని సూచించారు. నిత్య జీవితంలో యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ఉద్యోగ బాధ్యతలు, వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది శారీ రకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా సాధన చేయాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ యోగా



ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది యోగా ద్వారా శారీరక ఉల్లాసం,మానసిక ప్రశాంతత పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రామ్ నర్సింహారెడ్డి, కరుణాకర్, సుధాకర్, వేణు, ఆరిఫ్ అలీఖాన్, ఎస్.ఐలు రణధీర్ రావు, శ్రీధర్ రెడ్డి, ఉమసాగర్, కుమారస్వామి, సధాకర్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల సబ్ జైలులో ఘనంగా యోగ దినోత్సవం

-యోగను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జైలు పర్యవేక్షణాధికారి మొగిలేష్ సూచన.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 21

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 12 రోజులుగా యోగ మాస్టర్ రమేష్ ఖైదీలకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ విధానాలు నేర్పించి సాధన చేయించారు.యోగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఖైదీలు యోగాసనాలను ప్రదర్శించారు. యోగ వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించి, ఆరోగ్యవంతమైన జీవనానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.స్పెషల్ సబ్ జైలు పర్యవేక్షణాధికారి మొగిలేష్ మాట్లాడుతూ యోగను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ ఉత్తమ మార్గమని, ఖైదీలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ ఫయాజ్, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ హెయిర్ విత్ డ్రైవర్స్ సంఘం గౌరవాధ్యక్షుడిగా కంచర్ల రవి గౌడ్ ఎన్నిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక



ఆర్టీసీ హెయిర్ విత్ డ్రైవర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా గొర్రె రమేష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ నరేందర్, క్యాషియర్‌గా వెంకటస్వామి, రైటర్‌గా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శిగా శ్రీకాంత్, సలహాదారుగా లింగారావును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ హెయిర్ విత్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, సంఘ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భాస్కర్, సంతోష్, శ్రీనివాస్, మహేష్, ఓ. శ్రీనివాస్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన సన్మానం

-సర్పంచ్ దేవిక శ్రీధర్ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 21.



కోటగిరి మండలంలోని దోమలేడిగి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కొడూరు దేవిక శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామానికి కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న కార్యదర్శి నాగార్జున్ గౌడ్ కు గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు కార్యదర్శి దంపతులకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వ్యక్తులు ఎవరైనా సరే విధి నిర్వహణలో బదిలీలు సహజమే అని అన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆయన సాయ సహకారాలు అందిస్తూ గ్రామానికి అభివృద్ధి పథంలో నడుపుటకు ఆయన వంతు సహాయ సహకారాలు గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులకు అందించారని గుర్తు చేశారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చే వ్యక్తిగా ఆయన సేవలందించారన్నారు.గ్రామంలోని పరిశుభ్రత పాటిస్తూ, మురికి కాలువలు మంచినీటి సరఫరా చేయటములో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేసే వారని గుర్తు చేశారు. ఆయన విధి నిర్వహణలో ఆయన సేవలను గుర్తించి మా గ్రామం నుండి బదిలీపై బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి వెళుతున్న శుభ సందర్భంగా కార్యదర్శికి గ్రామపంచాయతీ సర్పంచ్ తో కలిసి పాలకవర్గ సభ్యులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొడూరు దేవిక శ్రీధర్ ఉప సర్పంచ్ భీంరావు పాలకవర్గ సభ్యులు విజయలక్ష్మి శంకర్ నాగమణి దిగంబర్ పటేల్ వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతాప్ కూచి నవీన్ రాము ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు అంగన్వాడి టీచర్ స్వరూప గ్రామపంచాయతీ కారోబారి గౌతమ్ పంచాయతీ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


# సాయి రూప ట్రస్ట్ అన్నప్రసాదం వేదిక అన్నదాత సుఖీభవ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణంలోని ఈరోజు మధ్యాహ్నం నిరాశ్రయులకు మరియు ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు, వీధియాచకులకు అన్నప్రసాదశీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాతలు సాబున్ కార్ సాయి ప్రసాద్ గారి పుట్టినరోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, సాబున్ కార్ శ్రీనివాస్ ,వాసాల హరిప్రసాద్ ,గౌశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు...

## చండూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 21

చండూరు ప్రభుత్వ వైద్యశాలలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యునానీ వైద్యురాలు సౌజన్య, యోగా శిక్షకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలో చండూర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, యోగా డేను ఘనంగా నిర్వహించారు యోగా గురువు మాదగోని నాగార్జున ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మల్లేష్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొండారెడ్డి వెంకటరెడ్డి (72) హాజరై యోగ పాఠాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మనసును శరీరాన్ని ఏకం చేసే ఏకైక సాధనం యోగా అని వారు అన్నారు. దైనందిన జీవితంలో యోగ తప్పనిసరని అన్నారు. మన రోజువారి జీవితం లో సమతులహారం తీసుకోవాలని క్రమం తప్పకుండ నీటిని తాగుతూ ఆరోగ్యం గా ఉండాలని వారు అన్నారు. మల్టి స్పెషలిటీ హాస్పిటల్ వస్తే అభివృద్ధి అయినట్టు కాదని రోగం రాకుండా ఉండటానికి మనం కృషి చేసుకోవాలని వారు అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు వెంకట్రెడ్డి మాట్లాడుతూ యోగాకి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేసి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ మల్లేష్ మాట్లాడుతూ యోగ ధ్యానం చేయుటం వల్ల ఆసనాలు వేయటం వల్ల శరీరం అన్ని రకాలుగా సహకరిస్తుందని మన పనులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని అన్నారు. పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బోయినపల్లి కస్తూర్బా పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల నివాస పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. రమాకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగవ్వ, యోగా గురువు కృష్ణహరి, మహిళా యోగా శిక్షకురాలు, ఏఎస్ఐ గంగారాజు, గంగారాజం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు విద్యార్థినులకు వివిధ యోగా ఆసనాలను




ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థినులు,



పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగకరమని వక్తలు పేర్కొన్నారు.

# అమ్మ వనంలో భక్త గణం

-వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం
-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, జూన్ 21: (తెలంగాణ పత్రిక)

దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా.... జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన



దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యాస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించవమ్మ... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

## యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని, యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,



కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శిక్షకులు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి బి. పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల కమ్ ఎఫ్ఏసీ కార్యదర్శి డీఎల్ఎస్ఏ పి. లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. "శీస్తుఖ టశీతీ నమఖశ్రీష్టవ చూస్త్రవఅఅస్త్ర (ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా)" అనే అంశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి కార్యకలాపాల ఇన్‌ఛార్జి అధికారి (రా×ూూా), ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ శిక్షకులు అశోక్ ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన విధానాలు, కామన్ యోగా ప్రోటోకాల్‌ను నిర్వహించారు. సూర్య నమస్కారాలు, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి సాధన వంటి యోగా ప్రక్రియలను అభ్యసింపజేశారు. యోగా సాధన ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, సమగ్ర ఆరోగ్యం మెరుగుపడుతాయని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడానికి యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన యోగా శిక్షకులు శ్రీ అశోక్, అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్, (రా×ూూా), ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## సద్దుమణిగిన కామారెడ్డి కాంగ్రెస్ పంచాయతీ

కామారెడ్డి , జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన కామారెడ్డి కాంగ్రెస్ అంతర్గత వివాదం హైదరాబాదులోని గాంధీభవన్ లో క్రమశిక్షణ కమిటీ ఎదుట ఎట్టకేలకు తెరపడింది. ఆదివారం గాంధీభవన్ లో జరిగిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమక్షంలో ఈ వివాదం ముగిసింది. ఈ పంచాయితీలో కామారెడ్డి కి చెందిన షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి లు మనస్పర్థలు, ఒకరిపై ఒకరు ఆరోపణలు మానేసి పరస్పరం చేతులు కలిపి ఇద్దరూ కలిసి పనిచేసేందుకు అంగీకరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,



టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిల మధ్య నెలకొన్న అంతర్గత వివాదం పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా ఉండటానికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఇరువర్గాల నేతలతో సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా కమిటీ ఇరువురు నేతలకు పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ బలోపేతం కోసం, పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేసింది. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని అంతర్గతంగా హైకమాండ్ దృష్టికి తీసుకురావాలే తప్ప, బహిరంగ విమర్శలు చేయకూడదని సూచించింది. పార్టీ నేతలు తమ పరిధిలోని వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదని, దీనివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
-సిరిసిల్లలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో "శీస్త్రు టశీతీ నవఘ్రీష్ఠ్యఎ చాస్త్రవఱఅస్త్ర (ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా) అనే అంశంతో నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. యోగా సాధనతో శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని




మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అనంతరం యోగా శిక్షకులు సూర్య నమస్కారాలు, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి సాధన ప్రక్రియలను అభ్యసింపజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డిప్యూటీ డీఎం హెచ్ ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ



అధికారి రాందాస్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారద, ఆయుష్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది

-అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి

కామారెడ్డి ,జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వి. గిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి ఖేలో ఇండియా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని, ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, క్రీడాకారులు,



ఆయుష్ శాఖ సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. డా. వెంకటేశ్వర్లు (ఆయుష్ నోడల్ అధికారి, అదనపు డీఎంహెచ్ఓ), జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాజా గౌడ్, జిల్లా యువజన



సేవల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. జిల్లా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి కోరారు.

# యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి







-జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం. పరంధామరెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 21

జిల్లా ఎన్‌సీసీ యూనిట్ జిల్లా యువజన, క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాల్వంచ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది యువత, క్రీడాకారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో యోగా నిపుణుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన ప్రక్రియలను నిర్వహించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పాల్గొన్న వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం. పరంధామరెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని అన్నారు. ఎన్‌సీసీ జిల్లా కో-ఆర్డినేటర్, టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాధాన్యత మరింత పెరిగిందని, యోగాను క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎన్‌సీసీ 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఎస్.కె. భద్రా మాట్లాడుతూ యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడబ్ల్యూఆర్‌జేసీ కొత్తగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ, డీఏవీ నవభారత్, ఓబీపీఎస్, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్, సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కేటీపీఎస్, ఏడీఈ, ఎన్‌సీసీ అధికారులు, వైద్య నిపుణులు, క్రీడా కోచ్‌లు కళ్యాణ్, డేనియల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళులు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత ఉద్యమకారుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, తెలంగాణ ఉద్యమ నాయకులు అన్నభీ మోజు నాగార్జునా చారి పాల్గొని జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి మేధోబలాన్ని అందించి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




ఎండి ఇలియాస్, తీరం శెట్టి కోటేశ్వరరావు, తిరుమలగిరి వజ్రం, గంగుల బిక్షం, పునాటి లక్ష్మీనారాయణ, కోలా రామస్వామి, సాదినేని శ్రీనివాసరావు, ఎండి షోయబ్, పల్నాటి జానకి రామ్ రెడ్డి, ఎండి షహనాజ్ బేగం, కోదాటి రమ, సూరయ్య సార్, తుమ్మల ఫణి కుమార్, పందిరి వేణు, జిడిఆర్ జానీ, సైదాచారి, రమావత్, వినోద్, వీర నాయక్, వల్లంపట్ల వినోద్, చిత్రం ఉమా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అంతర్గత శక్తిని మేల్కొల్పే అమూల్య సాధనం యోగా

-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అమూల్య సాధనం యోగా అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని అన్నారు. భారతీయ సంస్కృతి ప్రతిపాదించే సార్వత్రిక విలువల మాదిరిగానే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు యోగా యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించి ఆచరణలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందించగలరని అన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయించాలని ఎస్పీ సూచించారు. అనంతరం యోగా గురువును, వారి శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మొగిలి, నటేష్, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐలు కిరణ్ కుమార్, ఉపేందర్ చారి, రంజిత్, ఆర్ఎస్ఐలు రాజు, శ్రావణ్ యాదవ్, శ్రీనివాస్, సాయి కిరణ్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్కంపేటలో జయశంకర్ మానవ వనరుల కేంద్రం ఏర్పాటు కోసం కృషి



ఆత్మకూరు, జూన్ 21: (తెలంగాణ పత్రిక):

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ యోధుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతిని ఆదివారం అక్కంపేట గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుద్ధ భవన్ ఇంచార్జి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ అక్కంపేటలో జయశంకర్ మానవ వనరుల కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థలం కేటాయిస్తే, పూర్తి స్థాయిలో భవన నిర్మాణం చేపట్టి వివిధ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు డా. సత్యం, న్యాయవాది ధర్మార్జున్, సర్పంచ్ ముద్దం సాంబయ్య, రిటైర్డ్ డీఎస్పీ నర్సయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ముమ్మరంగా ఓవర్ లోడ్ వాహనాల తనిఖీలు

-మూడు వాహనాలు సీజ్

కామారెడ్డి, జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గ ప్రమీల మార్గదర్శకాల ప్రకారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న మూడు భారీ వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీ నిర్వాహకులు, భారీ వాహనాల యజమానులు ఎవరూ కూడా వాహనాలలో ఓవర్‌లోడ్ రవాణా చేయకూడదని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఫీ, కృష్ణ తేజ, రవాణా శాఖ కానిస్టేబుళ్లు , హోంగార్డులు పాల్గొన్నారు.

## గీత కార్పొరేషన్ ఛైర్మన్ ను కలిసిన నాయకులు



కామారెడ్డి,జూన్21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ కల్లుగీత సహకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందించేలా, ఆర్థికంగా భరోసా కల్పించే విధంగా చూడాలని విన్నవించామన్నారు గౌడ కులస్తులకు గీత వృత్తిలో ఆధునిక పద్ధతులలో నైపుణ్య శిక్షణ అమలుకై ప్రత్యేక చొరవ చూపాలని కోరామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతూ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు.

## ఎన్సిసి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం



పాపన్నపేట, జూన్ 21:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఎన్సిసి అధికారి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు రకరకాల యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## మనువాడ గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం

-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెంపునకు ప్రోత్సాహక చర్యలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా మనువాడ గ్రామ పంచాయతీ పాలకవర్గం విద్యాభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కుటుంబాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించాలని నిర్ణయించింది.ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కుటుంబాలకు నీటి బిల్లు (నల్ల బిల్లు) మరియు ఇంటి పన్నులో మినహాయింపు కల్పించనున్నట్లు గ్రామ పంచాయతీ ప్రకటించింది.అలాగే ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపింది.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం వెల్లడించింది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించిన పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల







-ప్రపంచానికి భారతదేశం అందించిన యోగ మహిమ
-యోగాతో ఆరోగ్యానికి బాటలు
-యోగం చేస్తే రోగం దూరం
-ఆరోగ్యం--ఆనందానికి యోగమే ఆధారం
-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 21 (తెలంగాణ పత్రిక):

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఈ దినోత్సవం ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం, మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం కోసం యోగా ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ సాధనలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని సూచించారు. యోగా మాస్టర్ మోహన్‌రావు విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. యోగా సాధన వల్ల రక్తప్రసరణ మెరుగుపడటం, ఒత్తిడి తగ్గడం, ఏకాగ్రత పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఛార్లెస్, విజయ్‌మోహన్, ఖదీర్ పాషా, రాము తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణ, సానుకూల ఆలోచనలు పెంపొందడంతో పాటు యోగా పట్ల మరింత ఆసక్తి కలిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన సదస్సు







-ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఫారాల ర్వహణపై తహసీల్దార్ విజయలక్ష్మి సూచనలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 21 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌ఓలు) ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ, జూన్ 25.6.2026 నుండి జూలై 24.7.2026 వరకు నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి బీఎల్‌ఓ తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ఓటర్లకు సంబంధించిన వివరాలను సేకరించాలని తెలిపారు. ఎన్నికల సంఘం అందజేసిన ఫారమ్-6, ఫారమ్-7, ఫారమ్-8 తదితర దరఖాస్తు ఫారాలను ఏ విధంగా నింపాలి, వాటిని ఎలా పరిశీలించాలి, దరఖాస్తుదారుల నుంచి అవసరమైన పత్రాలను ఎలా సేకరించాలి అనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇంటింటి సందర్శన సమయంలో ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించి, ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల సంఘం నుంచి అందిన కిట్లను బీఎల్‌ఓలకు పంపిణీ చేసి, వాటిలోని ఫారాలు, రిజిస్టర్లు, మార్గదర్శక పుస్తకాలను ఎలా వినియోగించాలో వివరించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ప్రతి బీఎల్‌ఓ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలనకు భద్రాద్రి కొత్తగూడెంలో 'ఆశ' ప్రత్యేక విభాగం ఏర్పాటు

-ప్యానల్ న్యాయవాదులుగా గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ నియామకం

కొత్తగూడెం లీగల్ న్యూస్, జూన్21 తెలంగాణ పత్రిక:

బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'ఆశ' (అవగాహన, సహాయం, మద్దతు, చర్యలు) ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. ప్రేమలత ఉత్తర్వుల మేరకు ఈ విభాగం పనిచేయనుంది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన ఈ విభాగం ద్వారా బాల్య వివాహాలను అరికట్టడం, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం, బాధిత బాలికలకు న్యాయ సహాయం అందించడం, అవసరమైన సందర్భాల్లో తక్షణ చర్యలుబి చేపట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'ఆశ' స్కీమ్‌లో భాగంగా ప్యానల్





న్యాయవాదులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్‌లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత నియమించారు. వీరు బాల్య వివాహాల నిరోధం, బాధితులకు న్యాయ పరిరక్షణ కల్పించడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేయడంలో సేవలు అందించనున్నారు. ఈ కమిటీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, భద్రాచలం మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, కొత్తగూడెం అదనపు జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీవో), జిల్లా సంక్షేమ అధికారి, కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, బాల్య వివాహాల నిరోధక అధికారి (సీఎంపీవో), జిల్లా న్యాయ సహాయ రక్షణ విభాగం ముఖ్య న్యాయవాది తదితరులు ఉంటారు. కమిటీ సభ్యులుగా ఎస్. షాహజాన్ పర్వీన్, జి. రామ్మూర్తి న్యాయవాదులు, అలాగే పారా లీగల్ వాలంటీర్లుగా బి. అనురాధ (పాల్వంచ), ఎస్.కె. సాగరా బేగం (కొత్తగూడెం), బి. బిక్షమయ్య (ములకలపల్లి), పి. రాజకుమారి (కొత్తగూడెం)లు కొనసాగనున్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వ యంతో ఈ విభాగం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో 'ఆశ' ప్రత్యేక విభాగం కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు చిరస్మరణీయం





-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రేరణకర్త మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కొరకు తన జీవితం అంత అంకితభావంతో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనిఆడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పి, ఉద్యమానికి ఎంతో బలాన్ని అందించిన గొప్ప తాత్వికవేత్తగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జయశంకర్ సార్ చేసిన సేవలు అమోఘమైనవని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

# యూరియా యాప్ పోవాలి కెసిఆర్ ప్రభుత్వం రావాలి

-బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 21.



కోటగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్ల రవికుమార్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. యూరియా యాప్ ఆన్లైన్ విధానంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. యూరియా యాప్ పై రైతుల వద్ద స్మార్ట్ఫోన్ లేక బుక్ చేసే విధానం పై అవగాహన లేక కష్టాలను ఎదుర్కొంటూ రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురైతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో రైతులు ఆనందంగా ఉన్నారని గుర్తు చేశారు కరోనా కష్టకాలంలో కూడా రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాల రాష్ట్ర ప్రజలకు సహాయ సహకారాలు అందించిందన్నారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సమావేశం సందర్భంగా తెలియజేశారు. కేంద్రంలో మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు యూరియా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల కోసం రోడ్డుపై వచ్చి ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు స్థానిక నాయకులు రైతులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. లేనియెడల జిల్లా స్థాయిలో డివిజన్లో స్థాయిలో మండలాల వారీగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరే కిషన్ బొట్టే గజేందర్ సమీర్ శంకర్ గౌడ్ కప్ప సంతోష్ నజీర్ గంగా ప్రసాద్ గౌడ్ సందీప్ పాల గంగారం కన్నం సాయిలు అస్గుల గంగారం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా

## యోగాభ్యాసంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

కామారెడ్డి, జూన్21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రాతిని ది)



అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిచ్కుంద మున్నూరుకాపు సంఘంలో సహజ సిద్ధ యోగ సమితి, బిచ్కుంద ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా పాల్గొని యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగ అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత , ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సహజ సిద్ధ యోగ సమితి సభ్యులు, మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు. యోగ దినోత్సవాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అభినందించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ఆత్మకూరు, జూన్ 21: (తెలంగాణ పత్రిక)



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రేరణామూర్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళు లర్పించారు. గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు భాషాబోయిన సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పోరాడారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆయన అందించిన స్ఫూర్తి, మార్గదర్శకత్వం నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అస్తిత్వం, స్వాభిమానం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు జయశంకర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో భాషాబోయిన సుధాకర్తో పాటు బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఇరుసడ్ల సదానందం, (చిరు) బాబు మియా, కార్యకర్తలు, గ్రామ పెద్దలు , జయశంకర్ అభిమానులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# రోడ్డుమీద చెరువులు ఇదాలేని బతుకులు

కామారెడ్డి ,జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత టిఆర్ఎస్ప్రభుత్వ హయాంలో మంజూరైన సెంట్రల్ లైటింగ్తో పాటు రోడ్డు అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే వినూత్న నిరసన చేపట్టారు. గుంతలతో నిండిపోయిన రోడ్డుపై వర్షపు నీటిలో కూర్చొని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. దుమ్ము, బురద, నీటి నిల్వలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల టిఆర్ఎస్నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కి మద్దతు తెలిపారు. "ప్రజల సమస్యలపై రాజీ లేదు... రోడ్డు పనులు పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది" అని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే స్పష్టం చేశారు.

# కామారెడ్డిలో ఘనంగా జయశంకర్ వర్ధంతి

కామారెడ్డి, జూన్21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రొఫెసర్ జయశంకర్ 15 వ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు ప్రొఫెసర్ జయశంకర్ 1952 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ,తన జీవితాన్నే తెలంగాణ కోసం త్యాగం చేసిన వ్యక్తి 2001 నుంచి మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెన్నంటి నడిచిన వ్యక్తి, రాష్ట్రం సిద్ధించాలనే తన కోరిక నెరవేరక ముందె 2011 సంవత్సరంలో మృతి చెందిన జరిగిందని తెలిపారు. తన ఆశయాలు నెరవేరాలని సాదించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మల్లి ఆంధ్ర పాలకుల చేతుల్లో పెట్ట దానికి పవన్ కల్యాణ్ , చంద్ర బాబు నాయుడులతో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వారితో కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలని చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్పార్టీ రక్షణగా ఉంటుందని తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పార్టీతో అభివృద్ధి జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాసర్ల స్వామి, క్రిష్ణాజి రావు, నజీరొద్దిన్, మాసుల లక్ష్మినారాయణ, సంగి మోహన్,ఉద్యమ కారులు పడాల జగదీశ్వర్, కృష్ణ యాదవ్ ,అనంత రాములు,, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, లింగారావు ఇలియాస్, క్రిష్ణ నరెందర్, షానూర్, పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ను తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

ఇల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామ రేషన్ డీలర్ గోనెపెల్లి మధు గత కొంతకాలంగా ఇతర జిల్లాల్లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. దీంతో రేషన్ పంపిణీ బాధ్యతలు ఆయన తమ్ముడు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అవకాశం కల్పించేలా ప్రస్తుత డీలర్ను తక్షణమే తొలగించాలని ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.తహసీల్దార్ కార్యాలయంలో జరిగే రేషన్ డీలర్ల సమావేశాలకు కూడా డీలర్ బదులు ఆయన తమ్ముడే హాజరవుతున్నారని, అధికారులు దీనిని గమనించడం లేదని గ్రామస్థులు మండిపడ్డారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం



చేగుంట 21 జూన్ తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించిన యోగ కార్యక్రమాలు జూన్ 12 నుండి వివిధ కార్యక్రమాలు ఇబ్రహీంపూర్ గ్రామంలో. డాక్టర్ సంఘమిత్ర. మాట్లాడుతూ. డోర్ టు డోర్.పర్యావరణ. యోగ సెంటర్ వద్ద చెట్లు నాటడం ర్యాలీ తీయడం మరియు ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన శరీరంలో అవయవాలు బలం ఏర్పడతాయి మరియు మానసికంగా ఒత్తిడి ఉండదు మనసుకు మనశాంతి యోగ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి కాబట్టి యోగకు క్రీడ ప్రాంగణం అవసరం లేదు కాబట్టి ప్రతి ఒక్కరూ చేయడం వల్ల ఆరోగ్యం తన ఉంటది కాబట్టి జూన్ 21 వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్. ప్రధానోపాధ్యాయులు. లతంబ్రావు. మరియు హోమియోపతి. డాక్టర్ సంఘమిత్ర. గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి. ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్. మరియు వార్డు సభ్యులు.ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి.మరియు యోగ టీచర్లు రాజ్యా నాయక్. నీరజ.మరియు ఉపాధ్యాయులు. అంగన్వాడి టీచర్లు. ఏఎన్ఎంలు.ఆశ వర్కర్లు. గ్రామ ప్రజలు. విద్యార్థిని .విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై స్కూటీని ఢీకొన్న డీసీఎం వ్యాన్ వ్యక్తి మృతి



మాదుగులపల్లి//నల్గొండ//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-



మాదుగులపల్లి మండలంలోని కుక్కడం వద్ద అద్దంకి-నార్కట్ పల్లి జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డి కుంటకు ప్రాంతానికి చెందిన 50ఏళ్ల ప్రజ్ఞాపురం బిక్షపతిగా గుర్తించారు. మిర్యాలగూడ నుండి నల్గొండ వైపు స్కూటీపై వెళ్తున్న బిక్షపతిని వెనుక నుండి వేగంగా వచ్చిన ఒక డీసీఎం వ్యాను బలంగా ఢీకొట్టడంతో వ్యక్తి వాహనం కిందపడడంతో తలపై నుండి దూసుకెళ్లింది. ఆయన హెల్మెట్ ధరించి ఉన్నప్పటికీ ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న మదుగులుపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు మృతదేహాన్ని పరిశీలించి వెంటనే పోస్టుమార్టం నిమిత్తము స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

తెలంగాణ పత్రిక



## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిట్స్, పక్షవాతం, బిపి, షుగర్ వ్యాదులకు ఉచిత వైద్య శిబిరం



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో స్థానిక నవజ్యోతి పాఠశాల నందు పేద ప్రజలకు ఫీట్స్ పక్షవాతం బిపి షుగర్ వ్యాధులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరము నిర్వహించన నైనది ఇట్టి శిబిరములో పాల్గొన్న 265మంది పేద రోగులను ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ మరియు డాక్టర్ సాహితి పరీక్షించారు. ఇట్టి వైద్య శిబిరము నందు పాల్గొన్న పేద రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను రంగా ధనమ్మ మరియు రంగా శ్రీనివాసుల జ్ఞాపకార్థం రంగా హరినాథ్ రంగా రంజిత్ మరియు శ్రీకర్ ఉచితంగా అందచేశారు. తదుపరి ఆరోగ్య శిబిరము అక్టోబర్ 18నాడు నిర్వహించబడునని ఇట్టి శిబిరాన్ని మిర్యాలగూడ పరిసర ప్రాంతంలోని పేద రోగులు వినియోగించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రమణారెడ్డి, కోలా శ్రీనివాస్, తెలిపారు. ఇట్టి వైద్య శిబిరమునందు వాలంటీర్లుగా చాపల శ్రీనివాస్, కృష్ణారావు, సురేష్, నక్క శ్రీనివాస్, శ్రీనివాస చారి, శోభారాణి, మహిత, నసీమా. భసత్యనారాయణ, బక్క శ్రీనివాసచారి. కోటిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నీట్ యూజీ 2026 పరీక్షలు

-నీట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 21

నీట్ యూజీ 2026 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష ముగిసే వరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163దీయూ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల తనిఖీ విధానం, ఇతర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసు అధికారులకు తెలియజేయవలసిందిగా అధికారులను కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు భంగం కలిగించిన, నిషేధాజ్ఞలు మీరిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బూసరాయిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

-యువతకు వాలీబాల్ కిట్లు అందజేసిన ఎస్సై సోమేశ్వర్..!
-మూఢనమ్మకాలపై అప్రమత్తత
-సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన..!

ఆళ్లపల్లి //తెలంగాణ పత్రిక ప్రతినిధి // జూన్ 21



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోని బూసరాయి గుత్తికోయ గ్రామంలో ఆదివారం ఆళ్లపల్లి ఠాణా ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించిన ఎస్సై, గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఆసుపత్రిని సంప్రదించి వైద్య సేవలు పొందాలని ఆయన పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలను చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలతో ముడిపెట్టి ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. అలాగే గ్రామస్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ యువత కోరిక మేరకు వాలీబాల్ కిట్లను అందజేసి క్రీడలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆత్మకూరు, జూన్ 21: (తెలంగాణ పత్రిక):

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు, యువకులు, విద్యార్థులు, యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు వివిధ ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక,



మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగాకు విశిష్ట స్థానం ఉందని, యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, స్వయంసేవకులు, యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన చిన్న శంకరంపేట సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్

-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 21



చిన్నశంకరంపేట సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువాగప్పి స్వాగతించారు. ఆదివారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో ఏర్పాటుచేసిన చేరిక సమావేశంలో, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని యువకుడైన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు పార్టీ కార్యకర్తలు సుమారు 200 మంది చేరారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భరోసా ఇచ్చారు. పార్టీలో ఏ నాయకుడైనా తన వద్దకు వచ్చి సమస్య చెప్పుకోవచ్చు అన్నారు. అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హలావత్ మోహన్ నాయక్, మాజీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, శంభుని రాజకుమార్ గౌడ్, వడ్ల శ్రీనివాస్, అరుణప్రభాకర్, మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్, మెడి గణేష్ ఆయా గ్రామాల సర్పంచ్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## వద్దిరాజు రవిచంద్ర--విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

కొత్తగూడెం జూన్ 21 తెలంగాణ పత్రిక

రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర--విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు మరియు పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వద్దిరాజు రవిచంద్ర--విజయలక్ష్మి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సేవలో నిరంతరం ముందుండే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి




అభినందనీయమన్నారు. వివాహ వార్షికోత్సవ వేడుకలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించడం ద్వారా ఆనందాన్ని పంచుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ విద్యార్థులు, బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

-బీఆర్ఎస్ నాయకులు సూదం నవీన్, ఏం ఏ. హకీమ్

కోటగిరి తెలంగాణ పత్రిక ,జూన్ 21.

తెలంగాణ రాష్ట్రంలో యూరియా యాప్ ను తీసుకు వచ్చి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ ను తొలగించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ హకీమ్, సూదం నవీన్ హెచ్చరించారు. పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ..... ఈసందర్భంగా డాక్టర్.హకీమ్,సూదం నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలకు ఆశపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రజలు ఇప్పుడు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు పక్కకు పెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలను సైతం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను రేవంత్ రెడ్డి సర్కారు నీరుగారుస్తుందని చెప్పారు. ఇంతటితో ఆగకుండా రైతులకు కావలసిన ఎరువులను సరఫరా చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ధ్వజమెత్తారు. యూరియా యాప్ పేరుతో రైతులను అధికారుల చుట్టూ తిరిగేలా చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. యాప్ లో లేని యూరియా షాప్ లో ఎలా దొరుకుతుందని ఎద్దేవా చేశారు. స్మార్ట్ ఫోన్ లేని రైతుల పరిస్థితి ఏంటి అని ఇప్పటివరకు ఎంతోమంది రైతులు యూరియా లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు.




యూరియా యాప్ పై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి వెంటనే యాప్ ను తొలగించాలని షాపూర్ లోనే నేరుగా యూరియా విక్రయించాలని కోరారు. రైతు బీమాకు సంబంధించి ప్రీమియం ఇప్పటివరకు చెల్లించలేదని వార్తలు వస్తున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమాకు సంబంధించిన ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులే బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికే రైతు బంధు పేరు మార్చి రైతు భరోసాగా ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టిందని చెప్పారు. రైతులు పంట పండించే సమయానికి వారికి అకౌంట్లో రైతు భరోసా నిధులు వేయాలని సూచించారు. లేదంటే రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమం దిశగా దూసుకెళ్తున్న రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సంక్షోభం వైపుకు తీసుకెళ్తుందని బిఆర్ఎస్ నాయకులు సాయినాథ్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన రెండు సంవత్సరాల్లోనే తేలిపోయిందని ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలను ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి తీవ్ర అసహనానికి గురి చేశారని రేవంత్ రెడ్డి చేతకాని పరిపాలననే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాజమార్గంగా పనికి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గంగాధర్, సాయినాథ్, అనిల్, గణేష్, ఎజాజ్, ఎకార్, హనుమంతు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# తనకు అడ్డుగా ఉన్నారని ముగ్గురుని పెట్రోల్ పోసి తగలబెట్టి ఆత్మహత్యగా చిత్రీకరించిన వ్యక్తి అరెస్ట్

-తనకు సంబంధించిన వాళ్ళు లేకపోతే తన దగ్గరికి చేరుతుందని దురుద్దేశంతో ఈ దారుణానికి ఒడిగట్టిన మాజీ భర్త

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో కలాల్వాడలో ఈనెల 5న జరిగిన సిలిండర్ పేలుడు ప్రమాదంలో నిజంగా ప్రమాదం కాదని పక్కా ప్రణాళికతో జరిగిన హత్యగా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు చేదించారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం వాసి శ్రీకాళహస్తి శిరీష్ కుమార్ మ్యాట్రిమోనీ ద్వారా మిర్యాలగూడకు చెందిన ధనమ్మ అనే మహిళతో రెండో వివాహం 2023లో జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో మిర్యాలగూడ కలాల్వాడ ధనమ్మ నివాసంలో ఆమె తల్లి చంద్రకళ 48, లక్ష్మణ్ 14, ప్రణతి 17, లను విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చనిపోయినట్లు చిత్రీకరించి ఒక పథకం ప్రకారం హత్య చేశాడు. బతుకుతెరువు కోసం పూణే వెళ్లిన ధనమ్మ తన తల్లి కుమార్తె కుమారుడు చనిపోయిన విషయం తెలుసుకొని మిర్యాలగూడెం రావడంతో అసలు విషయం బయటపడింది. ఈ దారుణానికి వడిగట్టిన సదరు హంతకుడు మ్యాట్రిమోనీ ద్వారా ధనమ్మ నీ లోపర్చుకొని పెళ్లి చేసుకున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇరువురు వేరువేరుగా ఉంటున్నారు. దనమ్మ సంబంధిత వివరాలు రాబట్టడం కోసం ఈ దారుణానికి ఒడిగట్టాడు. ధనమ్మ తెలిపిన వివరాల ప్రకారం అంతకుడు గురించి వాకప్ చేయగా జైలు నుంచి విడుదలై వచ్చి ఈ జాతకానికి ఒడిగట్టినట్లు తెలిపారు. మ్యాట్రిమోనీ ద్వారా పరిచయమైన మరో ఇద్దరిని కూడా ఇదేవిధంగా మోసం చేసి వివాహం మాడినట్లు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు తెలిపారు. డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎవ్వరైనా ప్రాణాలతో చెలగాటమాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గంలోని తుంగపాడు గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో రెండవ ప్రైజ్ విజేత నిలిచిన తుంగపాడు క్రీడాకారులకు, స్పాన్సర్ అయినటువంటి ఎస్ వి మోటార్స్ కోమటి ఇ వి హబ్ తుమ్మల ఫణి కుమార్ స్పాన్సర్ 15000 ం సీల్డ్), జట్టుకు ట్రోఫీని క్రీడాకారులకు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో తుమ్మల ఫణి కుమార్, గోవర్ధన్, లక్ష్మయ్య, శ్రీను, ఎర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, కంచుగంట్ల లింగయ్య, ఎం శ్రీను, వల్లపట్ల వినోదు, రామావత్ వినోద్ నాయక్, సైదులు, మరియు నిర్వాహకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువకులు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాదోమకొండ చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

కామారెడ్డి, జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండలోని చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన కార్యవర్గం ఇటీవల ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, సంఘ ప్రగతి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీ బత్తిని సిద్ధరాములు, ఉపాధ్యక్షులుగా శ్రీ గరుడాస్ గంగారాములు, కార్యదర్శిగా శ్రీ కూచని జగదీష్, కోశాధికారిగా శ్రీ కైంకొండ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా డైరెక్టర్లుగా శ్రీ అండె నాగభూషణం, శ్రీ బైసు సంతోష్ కుమార్, శ్రీ బాల సురేందర్, శ్రీమతి కోట్ల సదానంద, శ్రీమతి బొమ్మెర యమున ఎన్నికై సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను చేనేత కార్మికులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ వర్గాల ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ, నేతన్నల ఆర్థికాభివృద్ధి, చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, యువతను చేనేత వృత్తి వైపు ప్రోత్సహించడం మరియు సంఘాన్ని మరింత బలోపేతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సంఘం సభ్యులందరి సహకారంతో చేనేత రంగానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అంకితభావంతో కృషి చేస్తామని నూతన కార్యవర్గం స్పష్టం చేసింది.

# భద్రాద్రిలో ఘనంగా భూవరాహ యజ్ఞం

-32 దివ్య క్షేత్రాల మట్టితో ప్రత్యేక పూజలులిలి
-లక్ష మంది రైతులకు మృత్తికా ప్రసాదం పంపిణీలిలి
-మంత్రి తుమ్మలకు ఆహ్వానపత్రిక అందజేసిన డా. కృష్ణ చైతన్య స్వామి

దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 21




రైతులు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహస్వామి వారి దివ్య సన్నిధిలో ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు 'భూవరాహ యజ్ఞం' అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక, కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నృసింహ ఉపాసకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆహ్వానించారు. ఆదివారం ఆయన దమ్మపేటలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ యజ్ఞం కోసం దేశవ్యాప్తంగా ఉన్న 32 దివ్య క్షేత్రాల నుంచి పవిత్ర మట్టిని (మృత్తికను) సేకరించారు. ఆ మట్టికి 32 రోజుల పాటు విశేష పూజలు నిర్వహించిన అనంతరం, 25వ తేదీ నుంచి యజ్ఞాన్ని ప్రారంభిస్తారు. పూర్ణాహుతి అనంతరం ఆ పవిత్ర మృత్తికను ప్రసాదంగా రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సుమారు లక్ష మంది రైతులు పాల్గొంటారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. 'రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఆ ఉద్దేశంతోనే గత పదేళ్లుగా ఏరువాక పౌర్ణమి నాడు అన్నదాతలను సత్కరించి, వారికి మృత్తికా ప్రసాదాన్ని అందజేస్తున్నాం. యజ్ఞంలో ఉంచిన ఈ పవిత్ర మట్టిని వ్యవసాయ పొలాల్లో చల్లడం ద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయి. రైతులు ఆర్థికంగా బలపడతారు. రైతన్నలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి భూవరాహ యజ్ఞంలో పాల్గొని, మృత్తికా ప్రసాదాన్ని స్వీకరించాలి' అని ఆయన కోరారు.

# పాఠాలు చెప్పిన గురువు కాదు

-జీవితాలను తీర్చిదిద్దిన మహితా మేడంకు ఘన వీడ్కోలు..!
-గురువు వెళ్తున్నారు.. కానీ వేల హృదయాల్లో వెలిగించిన జ్ఞానదీపం ఎప్పటికీ ఆరదు
-అంకితభావానికి గుర్తింపుగా మహితా మేడంకు ఘన సన్మానం



ఆళ్లపల్లి// తెలంగాణ పత్రిక ప్రతినిధి// జూన్ 21

ఆళ్లపల్లి మండలంలోని శాంతి విద్యా నికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు మహితా మేడంకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మహితా మేడం పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆమె చొరవతో పాఠశాలకు స్థానికంగా మంచి గుర్తింపు లభించిందని, విద్యా ప్రమాణాల పెంపులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, మహితా మేడం మార్గదర్శకత్వంలో తమ పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలు పెరిగాయని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన అంకితభావం ప్రశంసనీయమని, ఆమె వంటి ఉత్తమ ఉపాధ్యాయురాలిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థులు భావోద్వేగానికి లోనై, మహితా మేడం తమకు కేవలం పాఠాలనే కాకుండా జీవిత విలువలను కూడా నేర్పించారని, ప్రతి విషయంలో ప్రోత్సహిస్తూ తమకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆమెతో గడిపిన ప్రతి క్షణం తమకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు మహితా మేడంకు ఘనంగా సన్మానం చేసి, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# దొంగ చాటుగా క్షేత్ర సహాయకుడికి అండగా నిలుస్తున్న అధికారులులి

-ఊరిలో అందరికీ పని బంద్ అనిచెప్పి ...ఎవ్వరికి తెలువకుండ తనకు దగ్గరి వారితో పనులు మండలాధికారులు ఏపీవో టి ఏ లు క్షేత్ర సహాయకుడు రవితో కలిసి అవినీతికి పాల్పతున్నరని గ్రామ ప్రజలు మాట్లాడుతున్నారు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామంలో జరుగుతున్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు సాగుతున్న తీరు పరిశీలించినట్లయితే అవకతవకలు జరుగుతున్నట్టుగా గ్రామ ప్రజలు ఆరోపించారు. గత రెండు వారాలు క్రితం పనులు నిలిపివేసి కూలీలను ఇంటికి పంపించారు .తరువాత తన అనుచరులతో కలిసి గుట్టు చప్పుడు కాకుండా పనులు దొంగచాటుగా ప్రారంభించారు .కొంతమంది పనులు ఎందుకు చేస్తున్నారని గ్రామ యువకులు నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెబుతు ఇష్టం వచ్చిన వారికి చెప్పకోమని దురుసుగా ప్రవర్తించడం జరిగింది.పనులు చేయకుండా నే ఫోటోలు దిగుతున్నారు జనవరి 2025 నుండి జరిగినటువంటి పనుల మస్టర్ లను పరిశీలించి నట్టయితే భారి అవినీతి జరిందని ఆరోపణలు వినబడుతున్నాయి. నిర్మల్ ప్రయివేటు హస్పిటల్ లో పనిచేసేవారి పేరున కూలీడబ్బులు రావడం గ్రామంలో మామిడి తోటలో పని చేస్తున్న యువకడి పేరున డబ్బులు రావడం ఇంకా పనికి రాని అనేక మంది గృహిణుల పేర్లు కూలీ డబ్బులు వచ్చాయని గ్రామ ప్రజలు తెలిపారు. మండల అధికారుల అండతో క్షేత్ర సహాయకుడు రవి అవినీతికి పాల్పడ్డారని విచారణ జరిపి అందరిపైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

ఇల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామ రేషన్ డీలర్ గోనెపెల్లి మధు గత కొంతకాలంగా ఇతర జిల్లాల్లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. దీంతో రేషన్ పంపిణీ బాధ్యతలు ఆయన తమ్ముడు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అవకాశం కల్పించేలా ప్రస్తుత డీలర్‌ను తక్షణమే తొలగించాలని ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.తహసీల్దార్ కార్యాలయంలో జరిగే రేషన్ డీలర్ల సమావేశాలకు కూడా డీలర్ బదులు ఆయన తమ్ముడే హాజరవుతున్నారని, అధికారులు దీనిని గమనించడం లేదని గ్రామస్థులు మండిపడ్డారు.

## అంగన్వాడీ కేంద్రంలో యోగ దినోత్సవం

కామారెడ్డి, జూన్ 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పురపాలక సంఘం 11 వ వార్డ్ లింగాపూర్ పూర్ గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం లో ఈ రోజు 21/6/26ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కిషోరిబాలికలుతల్లులు,చిన్నారుల తో యోగసనా లువేయించి యోగ ప్రము కృతనుతెలియచేసారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ ఉమారాణి వైద్య,ఆశ వర్కర్లు పి.లక్షిమి,మల్లేశ్వరి,తల్లులు పాల్గొన్నారు.

## విట్టోలి లో భారీ వర్షం

-గాలి వానకు లేచిపోయిన ఇంటి పై కప్పు



ముధోల్:21జూన్(తెలంగాణ పత్రిక)



మండలంలోని విట్టోలి గ్రామం లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామానికి చెందిన దండి చిన్నక్క ఇల్లు రేకుల తో ఉండడంతో ఒకేసారి గాలి వాన,వర్షం రావడంతో ఇంటి పై కప్పు లేచిపోయింది. ఇంట్లో ఉన్న చిరుధాన్యాలు, బట్టలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితురాలు వేడుకున్నారు. వర్షాకాలం ప్రారంభమై పక్షం రోజుల్లో భారీ వర్షం కురవడంతో రైతులు నేటినుండి వ్యవసాయ పనుల్లో నిమగ్నం కానున్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు



దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 21

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో దుంప శంకర్ ముక్తేశ్వరి దంపతుల కుమార్తె మహేశ్వరి పుష్పలంకరణ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు పాల్గొని వేడుక జరుపుకుంటున్న మహేశ్వరికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా వేడుకలో పాల్గొన్న పలువురిని ఆయన ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు తో పాటు యాదవ సంఘం నాయకులు పాక నాటి శ్రీను పాల్గొన్నారు

# కార్లలో వస్తారు పశువులకు మత్తు మందు ఇస్తారు అదిలాబాద్ జిల్లాలో పశువుల చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా

తెలంగాణ పత్రిక ప్రతినిధి



అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. కార్లలో వచ్చి పశువులకు మత్తు మందు ఇచ్చి మహారాష్ట్రలోని వధశాలలకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేయగా, మరో ఎనిమిది మంది పరారీలో ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గత కొంతకాలంగా రైతుల వ్యవసాయ పొలాలు, ఇళ్ల వద్ద కట్టేసిన పశువులు, అలాగే రోడ్లపై సంచరించే ఆవులు, ఎడ్లు కనిపించకుండా పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు నిఘా పెంచగా, అంతర్‌రాష్ట్ర పశువుల చోరీ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చిందికార్లలో వచ్చి పశువులకు మత్తు మందు ఇంజెక్ట్ చేసి అపహరిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో రాత్రి వేళల్లో పశువులు మాయమవుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన పశువుల చోరీ కేసును సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో ఛేదించినట్లు వెల్లడించారు నిందితులు భారీ కార్లలో వచ్చి, వాటి వెనుక సీట్లను తొలగించి, పశువులకు మత్తు మందు ఇచ్చి వాహనాల్లో ఎక్కించి మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతంలోని వధశాలలకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. అక్కడ పశువులను విక్రయించి భారీ మొత్తంలో అక్రమ లాభాలు పొందుతున్నట్లు గుర్తించామని చెప్పారు. ఈ ముఠాలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉన్నారని, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ పశువుల చోరీలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు. పోలీసుల కంటపడకుండా ఉండేందుకు నిందితులు వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చుకుని, టోల్‌ప్లాజాలు, చెక్‌పోస్టులు లేని మార్గాలను ఎంచుకుని నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారుఈ కేసులో మొత్తం 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వారిలో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, వారి వద్ద నుంచి ఒక కారు, ఐదు సెల్‌ఫోన్లు, నకిలీ నంబర్ ప్లేట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గత ఏడాదిన్నర కాలంలో ఆదిలాబాద్ జిల్లా తలమడుగు, తాంసి, జైనథ్, ఆదిలాబాద్ వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధుల్లో జరిగిన మొత్తం ఏడు పశువుల చోరీ ఘటనలకు ఇదే ముఠా పాల్పడినట్లు గుర్తించామని తెలిపారు. అలాగే నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లో కూడా వీరిపై కేసులు నమోదైనట్లు వెల్లడించారు. పశువుల చోరీలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ దృశ్యాలు, వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, కాల్‌డేటా విశ్లేషణ ద్వారా కేసును ఛేదించినట్లు ఎస్పీ వివరించారు.. ప్రజలు తమ పశువులను రాత్రి వేళల్లో సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. అరెస్టయిన నిందితులు మొహమ్మద్ షాహిద్ హబీబ్ ఖాద్రి (31), భివాండి, థానే జిల్లా, మహారాష్ట్ర. ఆలం షేక్ అనీష్ (24), ముంబై, మహారాష్ట్ర. ఫర్మాన్ సబీర్ షేక్ (27), కుర్లా ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర

# తెలుగు రాష్ట్రాల్లో తొలి వందే భారత్ స్లీపర్.. ఈ రూట్లోనే ప్రయాణం

-రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో తొలి వందే భారత్ స్లీపర్ రైలుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు రైల్వేశాఖ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మార్గాన్ని కూడా ఖరారు చేసింది. దేశంలో తొలి స్లీపర్ రైలును హౌరా-గువహతి మధ్య ప్రారంభమైంది. త్వరలోనే మరిన్ని రైళ్లు రానున్నాయితెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్. ఏపీ, తెలంగాణ మీదుగా ఇప్పటికే పలు వందే భారత్ రైళ్లు నడుస్తున్న విషయం తెలిసిందే. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు లాంటి ప్రధాన నగరాల మధ్య ఈ రైళ్లు కనెక్టివిటీని అందిస్తున్నాయి. వీటి రాకతో వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న ఈ రైళ్లల్లో స్లీపర్ కోచ్‌లు లేవు. కేవలం కూర్చోని మాత్రమే ప్రయాణం చేసే సౌకర్యం ఉంది. దూరపు ప్రయాణాలు చేసేవారు ఎక్కువదూరం కూర్చోని ప్రయాణం చేయడం కష్టమైన పని. అందుకే రైల్వేశాఖ వందే భారత్ స్లీపర్ కోచ్‌లను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇప్పటికే హౌరా-గువహతి మధ్య తొలి స్లీప్ ట్రైన్ ప్రారంభమవ్వగా.. మరిన్ని స్లీపర్ రైళ్లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది
తెలుగు రాష్ట్రాల్లో తొలి వందే భారత్ స్లీపర్ రైలు ఎప్పుడు, ఏయే మార్గాల్లో అందుబాటులోకి వస్తుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. అయితే ఇందుకు మార్గం సుగమం అయింది. సికింద్రాబాద్-ఢిల్లీ మధ్య వందే భారత్ స్లీపర్ ట్రైన్ ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తోంది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలను అనుసంధానం చేసేలా రాత్రిపూట ప్రయాణికుల కోసం స్లీపర్ రైళ్లను కేంద్రం అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా న్యూఢిల్లీ-సికింద్రాబాద్ మార్గం కూడా ప్రస్తావనకు వచ్చింది. రానున్న రోజుల్లో ఈ కారిడార్‌లో వందే భారత్ స్లీపర్ రానుంది. దీని వల్ల సౌకర్యవంతంగా ప్రయాణం చేయవచ్చు.ఈ మార్గాల్లో కూడా.. ఇక ఈ రూటుతో పాటు న్యూఢిల్లీ-శ్రీనగర్, ముంబై-అహ్మదాబాద్ , న్యూఢిల్లీ-పుణె, న్యూఢిల్లీ-చెన్నై, న్యూఢిల్లీ-హౌరా, న్యూఢిల్లీ-అహ్మదాబాద్, న్యూఢిల్లీ-ముంబై, ముంబై-బెంగళూరు మధ్య వందే భారత్ స్లీపర్ రైళ్లను రానున్న సంవత్సరాల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే వందే భారత్ స్లీపర్ రైల్ సెట్లు తయారుచేస్తున్నారు. శరవేగంగా వీటి తయారీ జరుగుతోంది. వీటి తయారీ పూర్తయిన తర్వాత విడతల వారీగా వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్రం పట్టాలెక్కించనుంది. రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని ప్రధాన నగరాలను అనుసంధానించేలా స్లీపర్ రైళ్లు రానున్నాయి. దీని వల్ల రాత్రిపూట ప్రయాణం మరింత సులువు కానుంది. ఈ రైళ్లల్లో ఎలాంటి శబ్దాలు, కుదుపులు అనేవి ఉండవు. ఈ ఏడాది జనవరిలో హౌరా-గువహతి మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రయాణికుల నుంచి దీనికి మంచి స్పందన లభిస్తోంది. ఆక్యుపెన్సీ రోజురోజుకి పెరుగుతోంది. ఈ రైళ్లకు డిమాండ్ పెరుగుతోంది.

# నీట్ రీ-ఎగ్జామ్ కరీంనగర్‌లో భారీ భద్రత





-7 కేంద్రాల్లో 3,000 మంది విద్యార్థుల హాజరు
-పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు
-రెండు అంచెల్లో తనిఖీలు, సీసీ కెమెరాలు, ఫిన్ జామర్ల ఏర్పాటు
-సీపీ గౌష్ ఆలం

ధర్మఘంట జూన్ 21 కరీంనగర్ ప్రతినిధి :

కరీంనగర్ నగరంలో జరుగుతున్న నీట్ రీ-ఎగ్జామ్ ను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 7 పరీక్షా కేంద్రాలలో దాదాపు 3,000 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ?పరీక్షల నిర్వహణకు సంబంధించి సీపీ వెల్లడించిన ముఖ్యమైన "భద్రతా చర్యలు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు" పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా 'సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్' గతంలో సెక్షన్ 144 అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు అంచెల తనిఖీలు పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ప్రతి విద్యార్థిని రెండు స్థాయిల్లో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మొదటి దశలో స్థానిక పోలీసులు, రెండో దశలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధులు ఈ ఫ్రిస్కింగ్ నిర్వహిస్తున్నారు. ?కేంద్ర బలగాల పహారా పరీక్షా కేంద్రాల వద్ద సరిపడా స్టాటిక్ బందోబస్తు ఏర్పాటు చేశామని, స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా ఈ బందోబస్తులో చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. కేంద్రాల చుట్టుపక్కల నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిఘా ఉంచుతాయన్నారు. "?బయోమెట్రిక్ మరియు నిఘా నేత్రాలు" పరీక్ష హాల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ హాజరు తీసుకున్న తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ?ఫిన్ జామర్లు" సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా, ఎలాంటి ఎలక్ట్రానిక్ మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పరీక్ష గదుల్లో ప్రత్యేకంగా 'ఫిన్ జామర్లను' అమర్చినట్లు సీపీ వివరించారు. పరీక్ష పూర్తయిన తర్వాత, ఆయా పరీక్షా పత్రాలను పటిష్టమైన పోలీసు ఎస్కార్ట్‌తో సురక్షితంగా హైదరాబాద్‌కు తరలిస్తామని సీపీ స్పష్టం చేశారు.?విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని, పరీక్షల నియమ నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

## మణుగూరు - సాంబాయిగూడెం మధ్య చెక్ పోస్ట్ ఏర్పాటు చెయ్యాలి

-బత్తుల వెంకటేశ్వర రెడ్డి.
-మద్యం సేవించి లారీలను నడిపితే, డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయాలి.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 21.



బి టి పి ఎస్ నుండి మణుగూరు ప్రయాణం యమలోకానికి ద్వారాలు తెరిచినట్టుగా ప్రాణాలను అరిచేతులు పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చిందని, బొగ్గు రవాణా పేరుతో రోజుకు వందలాది బొగ్గు టిప్పర్లు అతివేగంగా ప్రయాణిస్తూ ప్రయాణికులకు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయ్యాని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ మార్గమధ్యలో ఎన్నో యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు వందల సంఖ్యలో ఉన్నాయి. బొగ్గు రవాణా, ఇసుక రవాణా కోసం వందల లారీలు ప్రయాణించడమే కారణమని, డ్రైవర్లు మద్యం సేవించి అతి వేగంగా నడపడమే ఈ యాక్సిడెంట్లకు కారణమైనప్పటికీ పోలీస్ యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రయాణికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి రామానుజవరం నుండి సాంబయిగూడెం మధ్యలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి బ్రీత్ అనలైజర్ టెస్టులు పెట్టి మద్యం సేవించిన టిప్పర్, లారీ డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయాలి అని అప్పుడే ఈ సమస్యకు కొంత పరిష్కారం దొరుకుతుంది అని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు కోరారు.

## ఘనంగా 12వ. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 21.

పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో 12వ. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను యోగ ఇన్స్ట్రక్టర్ సతీష్ గౌడ్, జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పోతంగల్ మండల ప్రజలకు యోగ ప్రాముఖ్యత ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరం అని కొనియాడారు. యోగా సాధన మానవాళి శారీరక మానసిక శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. యోగ ఆసనాలు ధ్యానం మనిషికి ఆరోగ్యపరంగా సంతోషాన్ని అందించగలుగుతుందని యోగ ఇన్స్ట్రక్టర్ సతీష్ గౌడ్ జ్యోతి తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పోతంగల్ మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఆరోగ్య డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ .... ప్రజలకు యోగ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్స్పెక్టర్ డి. సతీష్ గౌడ్, జ్యోతి ఆశ వర్కర్లు శారద, సునీత, రేష్మ, లింగామని, అనిత గ్రామ నాయకులు కల్లూరి హన్మండ్లు (బజరంగ్) ,దిలీప్ సెట్, శేఖర్ సెట్, శేఖర్, దేవయ్య తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం



చందుర్తి, జూన్ 21,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని నక్కపల్లె లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయం లో పెద్దమ్మ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆదర్శ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా మొదలయ్యాయి.ఇందులో భాగంగా పెద్దమ్మతల్లి విగ్రహాన్ని గ్రామ వీధుల గుండా ఊరేగించారు.మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవానికి గ్రామ ప్రజలు హాజరయ్యి అమ్మ వారి ఆశీర్వాదాలు తీసుకోవాలని కోరారు.విగ్రహ ప్రతిష్టపన, అన్నదానం, హోమం,తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రాంతి కుమార్ మృతికి కారకుడైన సీఐ నాగరాజును వెంటనే విధుల నుంచి తొలగించాలి

-బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
-టీఎంహెచ్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్..!

అల్లపల్లి //తెలంగాణ పత్రిక ప్రతినిధి// జూన్ 21




పేరపోగు క్రాంతి కుమార్ మృతికి కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయవాడ సీఐ నాగరాజును తక్షణమే విధుల నుంచి తొలగించి, ఆయనపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీఎంహెచ్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (దళితరత్న) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పేరపోగు వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం శాఖ మంత్రి వెలగపూడి అనితలు ఈ ఘటనపై స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. పేరపోగు క్రాంతి కుమార్ మరణ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై జరుగుతున్న దాడులను టీఎంహెచ్‌డీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-యోగతో ఆరోగ్యం... ఆరోగ్యంతో అందమైన జీవితం
-దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి..
-ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ..



(తెలంగాణ పత్రిక)జూన్ 21 ఖమ్మం



ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు.యోగా దినమున జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా. వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా. పద్మావతి, నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మేళా కు ఆహ్వానం

-రైతు వేదిక ద్వారా విత్తనాలు పంపిణీ కార్యక్రమం
-గూడూరు మండలం వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 21.(తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని రైతులందరికీ తెలియపరిచే విషయంఏమనగా, రైతులకు నాణ్యమైన విత్తనాలు, పప్పుధాన్యాల విత్తనాలు అలాగే ఆధునిక ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించుటకు విత్తన మేళా ను 23-06-2026, మంగళ వారం నుండి నిర్వహిస్తామని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఈ విత్తన మేళాలో క్రింది వరి రకాల విత్తనాలకు మాత్రమేప్రభుత్వం బోనస్ అమలు అవుతాయని, వాటిలో - బీపీటీ 5204, హెచ్ఎంటి. సోనా, జై శ్రీరామ్, కె ఎన్ ఎం. 1638, ఆర్ ఎన్ ఆర్.15048, డబ్ల్యు జి ఎల్ 44, కె ఎం ఎం. 7715 పలు రకాల విత్తనాలకు మాత్రమే ప్రభుత్వం బోనస్తులు అందిస్తుందని సూచించారు. అదేవిధంగా వివిధ పప్పుధాన్యాల, అప్పరాలు, కురయగాలు విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ, తదితర వ్యవసాయ ఉత్పత్తులు కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని, ప్రజా ప్రతినిధులు అలాగే వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో, ఈ కార్యక్రమం నిర్వహించబడునని అన్నారు. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాకు హాజరై, అవసరమైన విత్తనాలు అలాగే వ్యవసాయ ఉత్పత్తులను పొందగలరని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ రైతులను కోరారు.

## ఘనంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

-కొత్తగూడ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో



కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 21.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకల సందర్భంగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి యు ఎఫ్. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి లు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం, ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం రోజున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారణం ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పొడిశెట్టి సురేష్, వీరస్వామి, రాహుల్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కోర్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 21

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దమ్మపేట కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి బి. భవాని ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి యోగా ఆసనాలు చేసి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్, కార్యదర్శి లక్కని నరేంద్రబాబు, సీనియర్ న్యాయవాది తుమ్మ రాంబాబు, కాలం సంధ్యారాణి, దర్గావలి, నల్లపు ఉదయ్ కుమార్, టి. అరుణ కుమారి తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని పాల్గొన్నవారు సూచించారు.

తెలంగాణ పత్రిక



## మాజీఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిచిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 21

చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి బబ్బురి అంజా గౌడ్ మూడు రోజుల క్రితం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు పరామర్శించారు. మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోస నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్ మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, తోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మేడ్చల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




మేడ్చల్, జూన్ 21 తెలంగాణ పత్రిక:

మేడ్చల్ పట్టణంలోని శ్రీ గార్డెన్‌లో పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. "ఆరోగ్యం కోసం యోగా" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం సాధన చేశారు. ఉదయం ప్రత్యేక యజ్ఞంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. నేటి ఆధునిక ఒత్తిడితో కూడిన జీవనశైలికి యోగా ఒక అద్భుతమైన ఔషధమని, నిత్యం కనీసం అరగంట పాటు యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని, యువత మొబైల్ ఫోన్ల వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను యోగా ద్వారా అధిగమించవచ్చని సూచించారు. ప్రజల్లో అవగాహన కోసం భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు ఎం కిషోర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పురపాలక అధ్యక్షురాలు జే.కే శైలజహరినాథ్, ఇతర స్థానిక నాయకులు, పతంజలి యోగ సమితి సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ముధోల్:21జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యోగ గురువు కైలాస్ విద్యార్థులకు యోగాసనాలు వేయించారు. యోగాసనాలు యొక్క ప్రాముఖ్యతను ప్రధాన చార్యులు సారథి రాజు విద్యార్థులకు తెలియజేశారు. మానసిక ప్రశాంతతకు యోగ మానవ జీవితంలో ఎంతో అవసరమని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళికామాత ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే





-మన్నేవారి జలాల్పూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు.. వన మహోత్సవంలో మొక్కలు నాటిన

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 21 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్పూర్ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళికామాత దేవాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని కాళికామాతను ప్రార్థించినట్లు తెలిపారు. చెట్ల పెంపకం భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద అని, పచ్చదన పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోదండ కృష్ణగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం....ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





-యోగా శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత ఆధ్యాత్మిక వికాసానికి ఎంతో దోహదపడుతుంది ఎమ్మెల్సీ శంకర్ నాయక్

-మిర్యాలగూడ పట్టణంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు :

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో ఈరోజు ఉదయం 5:30నుండి 8గంటల వరకు యోగ ప్రదర్శనలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆరోగ్యభారతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యోగా నిత్య సాధన చేయాలని యోగా చేసే వారందరి కోసం యోగా సెంటర్లను కట్టిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యోగా వలన రక్త ప్రసరన, ఊపిరితిత్తులు సవ్యంగా పనిచేస్తాయని, జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరోగ్య భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్సీ రంగాచార్యులు మాట్లాడుతూ యోగా చేయడం ఒక సాధన ఇది నిత్యం అవలంబించాలి ఏదో ఒకరోజు చేసి వదిలేస్తే ప్రమాదం కాబట్టి యోగా సాధకులు అందరూ ప్రతి రోజు అభ్యాసం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన మంత్రి ప్రగడ శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుటుంబం ఆధారంగా మార్పు కోసం పంచ పరివర్తన తీసుకురావాలని కోరారు. కలిసి భోజనం చేయడం అందరూ కలిసి గుడికి వెళ్లడం రామాయణ మహాభారతాలు పఠించడం లాంటివి చేయడం ద్వారా కుటుంబ ప్రభోజనని లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. స్వదేశీ జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలని సామాజిక సమరసితను పాటించాలని పౌర నియమాలను పాటించాలని దీని ద్వారా సమాజంలో మార్పు తేవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చెరుపల్లి కరుణాకర్ అధ్యక్షత వహించగా మిర్యాలగూడ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, కోలా సైదులు ముదిరాజ్, కన్న గుండ్ల అంజయ్య, గౌరు శ్రీనివాస్, పులిశెట్టి లక్ష్మయ్య, సరికొండ ప్రీతం రాజు, కోందూరు రాచయ్య, గూడూరు శ్రీనివాస్, పందిరి రవీందర్, చేదళ్ళ సత్యనారాయణ, రామకృష్ణ, ఉదయ్, యామిని వెంకటేశ్వర్లు, తలకోన శ్రీనివాస్ రెడ్డి, తోపాటు పట్టణంలో యోగా గురువులు యోగ సభ్యులు తదితరులు సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు.

# ట్రై సిరీస్ ఛాంపియన్ భారత్-ఏ... ఫైనల్లో శ్రీలంకపై ఘనవిజయం

-మొదటిపేజీ తరువాయి :

శ్రీలంక గడ్డపై జరిగిన ట్రై నేషన్ 'ఏ' సిరీస్‌ను భారత్ 'ఏ' జట్టు కైవసం చేసుకుంది. దంబుల్లా వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక 'ఏ' జట్టుపై 66 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ (94; 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి భారత భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. అనంతరం బౌలర్లు కూడా సమష్టిగా రాణించడంతో భారత్ సునాయాసంగా ట్రోఫీని అందుకుంది.

### ఛేదనలో శ్రీలంక పోరాటం

378 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది. భారత పేసర్ యశ్ ఠాకూర్ తన తొలి స్పెల్‌లోనే అవిష్క ఫెర్నాండో, నిరోషన్ డిక్వెల్లా, నువనిదు ఫెర్నాండో వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ చేర్చి శ్రీలంక టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ దశలో సదీర సమరవిక్రమ (52), వనుజ సహన్ (62) అర్ధ శతకాలతో ఆదుకునే ప్రయత్నం చేశారు. సహన్‌కు తోడు విజయకాంత్ వియస్కాంత్ (39) కూడా వేగంగా ఆడినా, భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో శ్రీలంక ఛేదన ఎప్పుడూ లక్ష్యం దిశగా సాగలేదు. చివరకు 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి పాలైంది.

సూర్యవంశీ విధ్వంసం.. భారత భారీ స్కోరు

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక 'ఏ' జట్టు బౌలింగ్ ఎంచుకుంది. అయితే, వారి నిర్ణయం తప్పని భారత ఓపెనర్లు నిరూపించారు. ముఖ్యంగా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించింది. కేవలం 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి లిస్ట్ ఏ క్రికెట్‌లో వేగవంతమైన అర్ధ శతకం నమోదు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ప్రియాంశ్ ఆర్య (39)తో కలిసి తొలి వికెట్‌కు కేవలం 8.5 ఓవర్లలోనే 132 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. శతకానికి కేవలం 6 పరుగుల దూరంలో సూర్యవంశీ ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ తిలక్ వర్మ (67), రుతురాజ్ గైక్వాడ్ (40), కుమార్ కుశాగ్ర (36) రాణించారు. చివర్లో అనుకుల్ రాయ్ (39; 15 బంతుల్లో) మెరుపులు మెరిపించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్ విజయం



బ్యాటింగ్‌లో సూర్యవంశీ విధ్వంసానికి తోడు, బౌలర్లు కూడా రాణించడంతో భారత్‌కు విజయం సులువైంది. శ్రీలంక పతనాన్ని శాసించిన యశ్ ఠాకూర్, ఖిప్రాజ్ నిగమ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనుకుల్ రాయ్ రెండు వికెట్లతో రాణించాడు. టోర్నమెంట్‌లో నెమ్మదిగా ప్రారంభించినప్పటికీ, తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లు, ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి భారత్ 'ఏ' జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంతో భారత యువ ఆటగాళ్లు తమ సత్తా చాటారు. తన అద్భుత బ్యాటింగ్ తో అలరించిన చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143